# సమగ్ర ఇంటింటి సర్వే 83 శాతం పూర్తి

**-99 శాతంతో ములుగు ప్రథమం**
**-50% తో జీహెచ్ఎంసీ చివరి స్థానంలో..**

ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోన్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన ఇంటింటి సర్వే 83.64 శాతం పూర్తయింది రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,16,14,349 ఇళ్లలో..మంగళవారం వరకు 83,64,331 ఇళ్లలో సర్వే పూర్తయిందని ప్రభుత్వం ప్రకటించింది. అత్యధికంగా సర్వే పూర్తయిన జిల్లాల్లో 99 శాతంతో ములుగు ప్రథమ స్థానంలో నిలవగా, 95 శాతంతో నల్గొండ, 93.3 శాతంతో జనగాం తృతీయ స్థానంలో నిలిచాయి. 50.3 శాతంతో జీహెచ్ఎంసీ చివరి స్థానంలో ఉంది. 87,807 మంది సిబ్బంది, 8,788 మంది పర్యవేక్షక అధికారులు సర్వేలో పాల్గొంటున్నారు. సర్వేకు ప్రజల స్పందన బాగుందని అధికారులు అంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వయస్సు పెంపు?

**-60 నుంచి 62 ఏండ్లకు.**

**-కేంద్ర ఉద్యోగులకు పెరిగిన పదవీ విరమణ వయస్సు క్యాబినెట్ ఆమోదం.**

**న్యూఢిల్లీ:** కేంద్ర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏండ్లకు కేంద్ర క్యాబినెట్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

నిర్ణయం తీసుకున్నది. అనుభవజ్ఞులైన ఉద్యోగుల సేవలను ఎక్కువ కాలం పొందడం వల్ల పరిపాలన మెరుగుపడుతుందని కేంద్రం భావిస్తుది. వాస్తవానికి ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా..మరోవైపు ఇప్పుడున్న ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు పెంచటంపై నిరుద్యోగుల్లో సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నది. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలకు ముందుగా కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందటం గమనార్హం. ఈ నిర్ణయం ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వస్తుంది.

**నేడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు.. రాష్ట్రంలోని 288 అసెంబ్లీ స్థానాలకు నేడు ఒకే విడతలో పోలింగ్.. నవంబర్ 23 ఓట్ల లెక్కింపు,ఫలితాల ప్రకటన..**

నేడు జారండ్ అసెంబ్లీ ఎన్నికలు.. మలి విడతలో 38 అసెంబ్లీ స్థానాలకు నేడు పోలింగ్.. జార?ండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు.. నవంబర్ 13 న 43 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగగా.. నేడు మలి విడతలో 38 స్థానాలకు పోలింగ్ నేడు మరో నాలుగు రాష్ట్రాల్లోని 15 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు .. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, కేరళలో మొత్తం 15 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు ఇవాళ వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన. వేములవాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేకపూజలు చేయనున్న సీఎం. వేములవాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం. అనంతరం వేములవాడలో బహిరంగసభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి తెలంగాణలో నేటితో ముగియనున్న టెట్ దరఖాస్తు గడువు

# ఖాళీ కడుపుతో క్లాసులా?

**-'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు**
**-రెండు పూటలా స్నాక్స్ ఇచ్చిన గత ప్రభుత్వం**
**-ఈసారి బడ్జెట్ విడుదల చేయని విద్యాశాఖ**
**-అర్ధాకలితో హాజరవుతున్న విద్యార్థులు!**
**-కొన్నిచోట్ల డీఈవోలు, హెచ్ఎంల చొరవతో అల్పాహారం**

పజా స్వేచ్ఛ

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా డీఈవోలు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈమేరకు ఇప్పటికే కొన్ని జిల్లాల్లో టెన్త్ విద్యార్థులకు సాయంత్రం వేళ స్పెషల్ క్లాసులు నిర్వహిస్తు న్నారు. కాగా ఈ తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు ఖాళీ కడుపుతో హాజరవుతున్నారు.ఈ విద్యా సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతీ రోజు సాయంత్రం 4.15 నుంచి 5.15 గంటల ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నారు. ప్రతీ ఏడాది దసరా సెలవుల తర్వాత ప్రారంభ మయ్యే క్లాసులు ఈసారి కాస్త ఆలస్యంగా షురూ అయ్యాయి. గత విద్యా సంవత్సరంలో రెండు పూటలా అల్పాహారం పెడుతూ స్పెషల్ క్లాసులు జరపగా.. ఈసారి కూడా అలాగే చేస్తే విద్యార్థు లు మరింత ఉత్సాహంతో చదివే అవ కాశం ఉంటుంది.లేదంటే మధ్యా హ్నం భోజనం చేసి పొద్దుపోయే వరకు ఉండి ఖాళీ కడుపుతోనే స్పెషల్ క్లాసులు వినాల్సి వస్తుంది. వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి ఉపాధ్యాయుల కొరత వల్ల కొందరు విద్యార్థులు చదువులో వెనకబడుతున్నారని గ్రహించిన విద్యాశాఖ.. ఇటీవల టీచర్లను సర్దు బాటు చేసింది.దీంతోపాటు స్పెషల్ క్లాసులు నిర్వహించి చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సారించింది. ప్రతి విద్యార్థి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యా యులు బోధి స్తూ.. వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఒక్కో సబ్జెక్టుపై రోజూవారీగా స్లిప్ టెస్టులు పెడుతూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్నారు.2023 విద్యాసం వత్సరం 'పది' ఫలి తాల్లో మోడల్ స్కూల్స్ 95.06 శాతం, కేజీబీవీలు 93.06 శాతం, ఎయిడెడ్‌లో 88.61 శాతం, జెడ్పీ స్కూళ్లు 86.03 శాతం, ప్రభుత్వ పాఠశాలల్లో 80.18 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. ఈసారి వందశాతం ఫలితా లు సాధించే దిశగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది.గతేడాది ప్రత్యేక బడ్జెట్.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,785 ప్రభుత్వ, జెడ్పీ, మోడల్ స్కూళ్లలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు లక్షన్నర మందికిపైగా ఉంటారు. గత విద్యాసంవత్సరంలో వీరికి స్పెషల్ క్లాసులు రెండు పూటలా నిర్వహించారు. పాఠశాల ప్రారంభానికి గంట ముందు, సాయంత్రం గంట సేపు బోధిస్తూ.. ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ పెట్టేవారు.ఇందుకోసం విద్యాశాఖ గతే డాది ప్రత్యేక బడ్జెట్‌ను కూడా విడుదల చేసింది. ఒక్కో విద్యార్థికి యూనిట్ ఖర్చుగా రోజుకు రూ.15గా నిర్ణయించి డీఈవోలకు అవసరమైన బడ్జెట్‌ను అప్పట్లో విడుదల చేశారు. కానీ, ఈ విద్యాసంవత్సరంలో స్నాక్స్‌కు బడ్జెట్ ఇంకా విడుదల చేయలేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెప్తున్నారు.డిసెంబర్ వరకు సాయం త్రం వేళ, జనవరి నుంచి రెండు పూటలా స్పెషల్ క్లాసులు నిర్వహిస్తామని అధికారిక వర్గాలు తెలిపాయి. గతంలో ఉదయం 9.30 గంటలకు పాఠశాలలు ప్రారంభమ వుతుండగా విద్యార్థులను గంట ముందుగా రమ్మనేవారు. కానీ, ప్రస్తుతం 9 గంటలకే ప్రారంభమవుతుం డడంతో ఉదయం వేళ స్పెషల్ క్లాసుల నిర్వహ ణ సాధ్యపడదని పలు ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి.జనవరి లేదా ఫిబ్రవరి నుంచి విద్యార్థులకు రెండు పూటలా స్పెషల్ క్లాసులు చెబుతూ స్నాక్స్ ఇస్తా మని అధికారులు చెబుతుండడం గమనార్హం. అయితే కొన్ని చోట్ల డీఈవోలు, హెచ్ఎంల చొరవతో.. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల సహకారంతో విద్యా ర్థులకు స్నాక్స్ అందజేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వయస్సు పెంపు?

**-60 నుంచి 62 ఏండ్లకు.**
**-కేంద్ర ఉద్యోగులకు పెరిగిన పదవీ విరమణ వయస్సు.**
**-క్యాబినెట్ ఆమోదం.**

**పజా స్వేచ్ఛ న్యూఢిల్లీ:** కేంద్ర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏండ్లకు కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. అనుభవజ్ఞులైన ఉద్యోగుల సేవలను ఎక్కువ కాలం పొందడం వల్ల పరిపాలన మెరుగుపడుతుందని కేంద్రం భావిస్తుది. వాస్తవానికి ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా..మరోవైపు ఇప్పుడున్న ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు పెంచటంపై నిరుద్యోగుల్లో సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నది. మహారాష్ట్ర, జారండ్ ఎన్నికలకు ముందుగా కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఆమోదం పొందటం గమనార్హం. ఈ నిర్ణయం ఏప్రిల్ 1, 2025 నుంచి అమల్లోకి వస్తుంది.

**నేడు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు..**

**-రాష్ట్రంలోని 288 అసెంబ్లీ స్థానాలకు నేడు ఒకే విడతలో పోలింగ్..**

**-నవంబర్ 23 ఓట్ల లెక్కింపు,ఫలితాల ప్రకటన..**



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

నేడు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు.. మలి విడతలో 38 అసెంబ్లీ స్థానాలకు నేడు పోలింగ్.. జార?ండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు.. నవంబర్ 13 న 43 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగగా.. నేడు మలి విడతలో 38 స్థానాలకు పోలింగ్ నేడు మరో నాలుగు రాష్ట్రాల్లోని 15 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు .. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, కేరళలో మొత్తం 15 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు ఇవాళ వేములవాడలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన. వేములవాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేకపూజలు చేయనున్న సీఎం. వేములవాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం. అనంతరం వేములవాడలో బహిరంగసభలో పాల్గొననున్న ముఖ్యమంత్రి తెలంగాణలో నేటితో ముగియనున్న టెట్ దరఖాస్తు గడువు

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 ప్రజా స్వేచ్ఛ

అయ్యప్ప భక్తులకు అన్నదానం మహా పుణ్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వాములకు భిక్ష మొదటి రోజు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మొదటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అయ్యప్ప భక్త సమాజం మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, గూనెల్లి రమేష్, విల్సన్ టైలర్, బాల్ రెడ్డి, అశోక్ గౌడ్, రవీందర్ గౌడ్, శికీరా రమేష్, పోలే రాజేశ్వర్, నేతలు అగ్గనూర్ బస్వం, కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, కొమ్ము కృష్ణ, కృష్ణ రెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.ం

## రోడ్డు ఆక్రమణలతో ట్రాఫిక్ కు తీవ్ర ఆటంకం

**ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**

కొందుర్గు,నవంబర్20 ప్రజా స్వేచ్ఛ

కొందుర్గు మండల పరిధిలోని నవపేట్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా అక్రమణలతో ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక జెడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల, హాస్టల్ ఉన్నందు వలన విద్యార్థులకు సైతం రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని తెలుపుతున్నారు. కావున అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## శివ మారుతి అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన 7 కే గ్రూప్ సభ్యులు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 ప్రజా స్వేచ్ఛ

శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో 7 కే గ్రూపు సభ్యులు జీ.మహేష్, శ్రీకాంత్ గౌడ్, రంజిత్, విక్రమ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ లు అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరం కమిటీ గౌరవ అధ్యక్షులు మోముల బసప్ప, అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, మంజూశ్రీ రఘు, నాగిళ్ళ కుమార్, ఆకుల వీరేష్ స్వామి, కోటి లింగం స్వామి, అల్లపురం వీరేష్ స్వామి, జైహింద్ రెడ్డి స్వామి, వెంకటేష్ యాదవ్ స్వామి, గోలేపు రాఘవేందర్ స్వామి, నక్కల ఆనంద్ స్వామి, మల్లారెడ్డి స్వామి, అత్యం మల్లేష్ స్వామి, చెలకల హరీ స్వామి, రమేశ్ స్వామి, రేటికల్ కార్తికేయ, రాకేష్ యాదవ్, గడ్డమీది జంగయ్య తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన తన్నీరు నాగేశ్వరరావు

ప్రజా స్వేచ్ఛఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.



ఎన్టీఆర్ జిల్లా/విజయవాడ విజయవాడలోని ఇంద్రప్రస్థానం హోటల్ నందు పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెం గ్రామ సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు గారి మనవరాలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, వైఎస్ఆర్సిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పూట్ల నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, అడ్వకేటర్ ఎన్.ఎస్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం పట్టివేత



గద్వాల జిల్లా బ్యూరో, నవంబర్ 20 ప్రజా స్వేచ్ఛ

అక్రమంగా తరలిస్తున్న నకిలీ మద్యాన్ని గద్వాల అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. గద్వాల అబ్కారీ సీఐ గణపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాయచూరు నుంచి కర్నూల్ కు ఓ స్కార్పియో వాహనంలో నకిలీ మద్యం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో జిల్లా మద్య నిషేధ, ఎక్సైజ్ అధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు నకిలి మద్యాన్ని మంగళవారం రాత్రి అయిజ శివారులో గద్వాల ఎక్సైజ్ అధికారులు వాహనాన్ని తనిఖీలు చేసి అందులో ఉన్న 6 లీటర్ల నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్కార్పియో వాహనం సీజ్ చేసి మొత్తం నలుగురి నిందితుల మీద కేసు నమోదు చేయగా వీరంతా గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వారుగా దర్యాప్తులో తేలిందన్నారు. అందులో ఈడిగా చిన్న ఊరుకుంద గౌడ్ అదుపులోకి తీసుకోగా బోయ రవి నాయుడు, ఈడిగా పెద్ద ఉరుకుంద, బోయ బీమేష్ లు పరారైనట్లు ఎక్సైజ్ సీఐ గణపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ తనిఖీలో అబ్కారీ ఎస్ఐలు వెంకటేష్, వీరేశలింగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గాంధీ



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20 ప్రజా స్వేచ్ఛ

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసివనంలో అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కాశినాథ్ యాదవ్, పోశెట్టి గౌడ్, ఆదర్శ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంతుల సురేందర్‌రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



ఎల్బీనగర్, నవంబర్ 20 ప్రజా స్వేచ్ఛ

కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ సీనియర్ నాయకులు అనంతుల సురేందర్ రెడ్డి రెండో కూతురు జాన్వి వివాహం యశ్వంత్ రెడ్డితో కేబీఆర్ కన్వెన్షన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, టీపీసీసీ క్యాంపేనింగ్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు, మధుయాష్కి గౌడ్, మదర్ డైరీ మాజీ చైర్మన్ జితేందర్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డిలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



ప్రజా స్వేచ్ఛ వరంగల్ ప్రతినిధి, నవంబర్ 20

హసన్ పర్తి మండలం ఏర్రగట్టు గుట్ట బాలాజీ గార్డెన్స్ లో ఎల్ఐసి జనరల్ సెక్రెటరీ (ఎమ్మెల్యే మేనల్లుడు) మర్రి ప్రభాకర్ కుమార్తె వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే తో పాటు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్,వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజం కింద చెప్పిన రీతిగా ఉంది.

ప్రజా స్వేచ్ఛ

మనిషి వింతైన జీవి. ఏ సమయానికి ఎలా మారుతాడో తెలియని పరిస్థితి. ముఖ్యంగా అనులోచనే ప్రధానంగా నడుస్తున్న నేటి మనిషి. మనిషి కనీస ఆలోచన కూడా చేయలేకుంటున్నాడు. మారుతున్న సమాజానికి అనుకూలంగా మారడం లేదు భావజాలాన్ని బట్టి చూస్తే వేల ఏళ్ళ నాటి భావజాలమే ఇంకా మనుషులను పీడిస్తున్నది. పక్కవారిని చూసే, ఎదుటివారిని చూసే కొన్ని ఆచరిస్తున్నాడు తప్ప నిజంగా వీటిని ఆచరిస్తే, అనుసరిస్తే లాభమా? నష్టమా? వీటివల్ల సమాజానికి ఏమి లాభం? అని ఆలోచించడం లేదు. తన సమయాన్ని కూడా వృధా చేసుకుని డబ్బును వ్యర్థంచేసే చాలా పనులు చేస్తున్నాడు. మనిషి ఇంకా ప్రకృతి సంఘటనలను అర్థం చేసుకోకుండా వేల ఏళ్ల నాటి మనుషుల లాగానే ఆటవిక ప్రవృత్తితో జీవనం గడుపుతున్నాడు. మారుతున్న సహా సమాజానికి అనుకూలంగా తన భావజాలాన్ని మార్చుకోలేకపోతున్నాడు. తండ్రులు ఆచరించారని, తల్లులు చెప్పారని, గురువు బోధించాడని, సహచరులు వెళుతున్నారని

కొన్ని అనవసర పనులు, అనవసర భావజాలంతో నిర్వహిస్తున్నాడే తప్ప ఇతరులను అనుసరించే ముందు, ఇతరుల భావాలను ఆచరించే ముందు కనీస ఆలోచన కూడా చేయలేకపోతున్నాడు. ఇదే మన దేశానికి పట్టిన దరిద్రం మన దేశ ప్రజలు 90 శాతం మంది అబద్దాలతో జీవనం గడుపుతున్నారు.

రేపులు చేసినోడు ,

బాబా అవుతున్నాడు..

హత్యలు చేసినోడు నాయకుడు

అవుతున్నాడు...

అవినీతి చేసినోడు అధికారి అవుతున్నాడు....

పంట పండించే రైతు అడుక్కు తింటున్నాడు..

కష్టపడి చదివిన వాడు బికారి అవుతున్నాడు..

చదవని వాడు వ్యాపారిగా మారి కోట్లకు పడగలెత్తుతున్నాడు.

న్యాయంగా ఉండేవాళ్ళంతా, నాశనం అవుతున్నారు.(అందరు కాదు)

అన్యాయాలు,అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు చేసినవాళ్లు అందలం ఎక్కుతున్నారు.

ఇదే మన 70 ఏళ్ల స్వాతంత్ర్యం. సమాజానికి అందించిన ఫలితాలు

ధనం ఉంటే,సుఖంగా ఉంటే,హాయిగా ఉంటే అయ్యగార్లను, పురోహితులను పూజారులను కలుస్తాం. (ఇది మూఢత్వంగా పరిగణించాలి). సైన్స్ ప్రకారం అన్ని రోజులు మంచివి కానీ ఏరోజు మంచిదని అయ్యవారి దగ్గరికి వెళ్తున్నాం. సహజంగా ప్రకృతి సంఘటనను అర్థం చేసుకో లేకుండా ఏదీ తెలియని, ఏమీ తెలియని, సైన్సు చదువుకొని అయ్యవారి దగ్గర కూడా వెళ్లి మనం ఏ రోజు మంచిది అని అడుగుతున్నాం. ఆయన గారు ఇది చెప్పాలో అర్థం కాకుండా ఒక ఇది మంచిది పో అంటే మనం నమ్మి కొత్త కార్యక్రమాలు మొదలు పెడుతున్నాం. ఒకవేళ అవి చెడు ఫలితాలు ఇస్తే మన ఖర్మ అనుకుంటున్నాం. మంచి ఫలితాలు ఇస్తే అయ్యవారు నిజంగా చెబుతాడు.

మంచివాడు అంటున్నారు.

పిల్లలను స్కూల్ లో చేర్పించాలంటే...

మంచిరోజు కోసం అయ్యగార్ని కలుస్తాం. ఆయన గారు చెప్పిన రోజున మనం స్కూళ్లో చేర్పిస్తాము. స్కూళ్లో చదివే వారందరూ ఉత్తీర్ణులు కారు. ఉద్యోగాలు సంపాదించరు ఎందుకు?

పిల్లవాడి యొక్క శ్రద్ధ, పట్టుదల, చదివిన తీరును బట్టి ఉత్తీర్ణుడవుతాడే తప్ప మంచి రోజు చూసి పిల్లల్ని స్కూళ్లో చేర్పిస్తే గొప్ప వాళ్ళు కాలేరు.

కారు కూడా, కొందరు కావచ్చు కాకపోవచ్చు. పిల్లవాడు బాగా చదవనప్పుడు అయ్యవారి దగ్గరికి పోయి నిలదీయాలి.మంచి రోజు చూసి వేషాము కదా నీ మాటలు అబద్ధాలు అయినాయి. దీనికి నీ సమాధానమేమి?అని అడగాలి. స్కూల్ లో ఫీజులు పెంచినప్పుడు, ఫీజులు కట్టాల్సి వచ్చినప్పుడు, అన్యాయం అనిపించినప్పుడు,

న్యాయం కోసం చట్టాలను, రాజ్యాంగాన్ని ఆశ్రయిస్తాం. కానీ అయ్యవార్ల దగ్గరికి పోము.

ఉద్యోగం రాగానే చర్చికి, గుడికి వెళ్ళి దేవునికి కొబ్బరికాయ కొడతాం. ప్రార్థనలు చేస్తాం.

అయ్యగారికి త్రుణమో, ఫణమో చెల్లించుకుని ఆయన ఆశీర్వాదం తీసుకుంటాం. ఉద్యోగాలు మన చదువును బట్టి మన నిపుణతను బట్టి వస్తాయే తప్ప గుడిలోని దేవుడు, పూజలు చేసే అయ్యవారు ఆశీర్వాదం ఇచ్చే పంతులుగారు మనకు ఉద్యోగం ఇవ్వరు. వారి వల్ల ఏదీకాదు. వారికి తీసుకోవడమే తప్ప ఇవ్వడం తెలియదు దేవుడి పేరు చెప్పి పక్కనున్న వాళ్లు కోటీశ్వరులు అవుతున్నారు కానీ మనమే కష్టపడిన డబ్బంతా ధారపోసి మనం అభివృద్ధి చెందడం లేదు. మిత్రులారా బాగా ఆలోచించండి. కష్టపడి మనం సంపాదించిన డబ్బుతో,ఏదైనా కొత్త వాహనం కొన్నప్పుడు,గుడికి వెళ్లి పూజలు జరిపించి,నిమ్మకాయలు వాహనం టైర్ కింద పెట్టి తొక్కించి,వాహనానికి మిరపకాయలు, నిమ్మకాయలు, జీడిగింజలు కట్టి, పూజలు చేసిన అయ్యవారికి దక్షిణ సమర్పించుకుని. కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకొని, దేవుడికి మొక్కి వస్తాము.

కానీ తన పరిశోధనలతో ఆ వాహనాన్ని, తయారు చేసిన శాస్త్రవేత్త పేరైనా స్మరించము. గుడికి వెళ్లి పూజలు జరిపినంత మాత్రాన పూజారులు మంత్రాలు చదివినంత మాత్రాన వాహనానికి ప్రమాదాలు జరగకపోవు. ప్రమాదాలు జరగడం జరగకపోవడం మనపై ఆధారపడి ఉంటుంది. మన ముందు వచ్చే మనుషులపై ఆధారపడి ఉంది. అంతేకానీ పూజలు చేసినంత మాత్రాన ప్రమాదాలు జరగవు అని అనుకోవడం మూర?త్వం. వాహనం చెడిపోయినప్పుడు,మెకానిక్ వద్దకు వెళతాము.కానీ దేవుని దగ్గరకు వెళ్ళం. పూజారి దగ్గరకు వెళ్ళి ప్రశ్నించం. ఆఫీసులో ఎవరైనా ఇబ్బంది పెట్టినప్పుడు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

, ప్రమోషన్లలో అన్యాయం జరిగినప్పుడు ... చట్టాలను, ప్రభుత్వ ఉత్తర్వులను,

రాజ్యాంగాన్ని ఆశ్రయిస్తాం.

అమ్మాయికో, అబ్బాయికో పెళ్ళి చెయ్యాలంటే...

అయ్యగారిని కలిసి జాతకాలు చూపించుకుని, ముహూర్తం, నక్షత్రం, రాహుకాలం ,యమగండం మంచిరోజు చూసుకుని.. .అయ్యగారికి అడిగినంత దక్షిణ చెల్లించుకుని ఆఖరికి ఆయన కాళ్ళు మొక్కి ఆశీర్వాదం తీసుకుంటాం. లక్షలు ఖర్చుపెట్టి పెళ్లి చేసుకున్నందువల్లనే సంసారాలు సరిగ్గా జరగవు లక్షలు ఖర్చుపెట్టినా ఖర్చు పెట్టకుండా వధూవరుల వధూవరుల సంతోషమే సుఖ సంసారానికి మూలమవుతుంది.పెళ్లి అనేది ఇద్దరి ఇష్టానుసారం జరగాలి సంసారం కూడా ఇద్దరి అనుగుణ్యత వల్ల సుఖంగా జరిగిపోతుంది కానీ దేవుని ఆశీర్వాదం వల్ల పూజారి మంత్రాల వల్ల కాదు.

భార్యా, భర్తలకు ఏదైనా తగాదా రాగానే.... అయ్యవారి ముహూర్తం ప్రశ్నించకుండా, రాజ్యాంగాన్ని ఆశ్రయిస్తాం.

అమ్మా, అయ్యకు ఎంతకష్టం ఒచ్చినా...

తిండికూడా పెట్టకుండా, పట్టించుకోకుండా, రోడ్డుపై వదిలేసి,తల్లిదండ్రులు తమకు లేనట్టుగానే, కానట్టు గానే ప్రవర్తిస్తారు. వారి గురించిన బాధ ఏమీ లేకుండా,ఆలోచించకుండా

హాయిగా బ్రతికేస్తాం.

వాళ్ళు చనిపోగానే...

అయ్యాగారిని కలిసి... చనిపోయిన దినము, నక్షత్రము ,ముహూర్తము చూపెట్టుకొని,

ఐదొద్దుల దినం అని, పదొద్దుల దినం అని, నెల మాసికం అని, సంవత్సరీకం అని . చచ్చిన వారి పేరు మీద దానాలు చేస్తూ, బతికుండగా

గంజి కూడా పోయనివాళ్ళు,లక్షలకు లక్షలు అప్పులు చేసి మరీ దినకార్యాలు జరిపిస్తాం. ఇదంతా చూసే వాళ్ళ కోసమే చేస్తారు తప్ప నిజంగా చనిపోయిన వాని మీద ప్రేమ కాదు.

అమ్మా, అయ్యా జీవితాంతం కష్టపడి..

తినకుండా, తాగకుండా కూడబెట్టిన ఆస్తులు ఇబ్బందులలో పడితే మాత్రం...

రాజ్యాంగాన్ని ఆశ్రయిస్తాం. పోలీస్ స్టేషన్లు, కోర్టులు తిరుగుతాం.

ఈ విధంగా మన జీవితంలో జరిపే శుభ శుభ కార్యక్రమాలకు చదువుకున్న వారు సైతం డిగ్రీలు ఉన్నవారు. సైన్స్ చదువుకున్న వారు కూడా అయ్యవార్లదగ్గరికి పరిగెత్తుతున్నారంటే వారు జ్ఞానం కోసం చదువుకోవడం లేదు కేవలం ఉద్యోగ నిమిత్తం బతుకుదెరువు కోసం మాత్రమే చదువుకున్నవారు అనుకోవచ్చు కాసింతైనా జ్ఞానం లేని చదువు ఎందుకు వ్యర్థం? వారిని చదువుకున్న అజ్ఞానులుగా పిలవాలి. మన విద్యా విధానం మనుషులను అజ్ఞానం నుండి విజ్ఞానానికి మార్చాలి కానీ మన విద్యా విధానం కూడా ప్రాతిపదిక పైనే ఉన్నదనడం అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా మన విద్యా విధానాన్ని వైజ్ఞానిక దృక్పథంతో మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అడియాల శంకర్,అధ్యక్షులు, తెలంగాణ హేతువాద సంఘం

# జనవరిలో పంచాయతీ ఎన్నికలు..!!

**-ఎప్పుడెప్పుడా అని తెలంగాణ మొత్తం ఎదురుచూస్తున్న పంచాయతీ ఎన్నికలు జనవరిలో నిర్వహించే అవకాశాలున్నాయని సమాచారం. డిసెంబర్ చివరి వారంలోనే షెడ్యూల్ విడుదల చేసి...**

ప్రజా స్వేచ్ఛ

జనవరి 7వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చే సూచనలు ఉన్నట్లు సమాచారం అందుతోంది. పంచాయతీ ఎన్నికలను ఈ సారి మూడు దశల్లో నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. జనవరి 21వ తేదీన తొలి దశ, జనవరి 25వ తేదీన రెండో దశ, జనవరి 30వ తేదీన మూడో దశలో పోలింగ్ జరిగే అవకాశం ఉంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటల నుంచి అధికారులు కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ పూర్తయ్యాక ఉపసర్పంచ్ ఎన్నిక ఉంటుందని సమాచారం. ఈ నేపథ్యంలో పంచాయతీలు, వార్డు సభ్యులకు సంబంధించి



రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు నడుస్తున్నట్లు తెలిసింది.

**పోటీకి అర్హతలు ఇవే..**

- సర్పంచ్/వార్డుకు పోటీ చేసే అభ్యర్థికి ఇద్దరి కంటే ఎక్కువమంది సంతానం ఉంటే పోటీకి పనికిరారు
- 1995 జూన్ 1 తర్వాత మూడో సంతానం ఉండరాదు.
- ఒక కాన్పులో ఇద్దరు లేదా ముగ్గురు పుడితే వారు పోటీలో పాల్గొనవచ్చు.
- పోటీకి కనీస వయసు 21 సంవత్సరాలు నిండి ఉండాలి.
- పోటీ చేసే అభ్యర్థి గ్రామ పంచాయతీలో ఓటరుగా నమోదై ఉండాలి.
- వార్డు మెంబర్/సర్పంచ్కు ప్రతిపాదకుడు అదే వార్డు/గ్రామంలో ఓటరు అయి ఉండాలి.
- స్థానిక సంస్థల్లోని ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పోటీ చేయరాదు.

దేవాదాయ సెక్షన్ 15 ప్రకారం ఏర్పాటుచేసిన సంస్థల్లోనివారు పోటీకి అనర్హులు.

- ప్రభుత్వం ద్వారా 25 శాతానికి మించి పెట్టుబడి కలిగిన సంస్థలు/కంపెనీల మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్లు, సెక్రటరీలు పోటీ చేయరాదు.

ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామా చేసి ధ్రువీకరణను నామినేషన్ల పరిశీలనలోపు ఇస్తే వారు అర్హులే.

